తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
27 ఆగస్టు 2024
పేజీలు : 08



# ఆ అనుభూతే వేరు..!



- ఐఐటీలో డ్రైవర్ లెస్ కారు
- డ్రైవర్ లేకుండా నడిచే కారు అద్భుతం
- డ్రైవర్ లెస్ సాంకేతికత త్వరలోనే ఆచరణలోకి రావాలి
- ఏఐ సేవలను అన్ని రంగాల్లో వినియోగించుకుంటాం
- కారులో ప్రయాణించిన మంత్రి శ్రీధర్‌బాబు

మెయిన్‌లో

సంగారెడ్డిప్రతినిధి, ఆగస్టు 26(జనంసాక్షి)

భారత విజ్ఞాన పరిశోధనా సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో రూపొందించిన డ్రైవర్ లేకుండా నడిచే కారు అద్భుతంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు ప్రశంసించారు. సంగారెడ్డి జిల్లా కందిలోని ఐఐటీ క్యాంపస్‌లో డ్రైవర్ లెస్ వెహికిల్‌లో మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఐఐటీ డైరెక్టర్ మూర్తి ప్రయాణించారు. అనంతరం తన అనుభూతిని తెలియపరిచారు. ఐఐటీ హైదరాబాద్ విద్యార్థులను మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. అంతకుముందు ఐఐటీ పరిశోధన సంస్థ పని తీరు గురించి మంత్రి శ్రీధర్ బాబు డైరెక్టర్ మూర్తిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్ లెస్ కారు అద్భుతంగా ఉందన్నారు. దీనిని రూపొందించిన హైదరాబాద్ ఐఐటీ దేశానికే గర్వకారణమన్నారు. అయితే, ప్రయోగ దశలో ఉన్న ఈ డ్రైవర్ లెస్ సాంకేతికత త్వరలోనే ఆచరణలోనికి రావాలంటూ మంత్రి ఆకాంక్షించారు. ఏఐ సేవలను అన్ని రంగాల్లోనూ వినియోగించుకుంటున్నట్లు ఆయన చెప్పారు.

## శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

శ్రావణ మాస సోమవారం సందర్భంగా జడ్చర్ల లోని శ్రీ రంగనాయక స్వామిని సోమవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానన్నారు. శ్రీ రంగనాయక స్వామి దేవాలయానికి ఎన్నో ఏళ్ళ చరిత్ర ఉందని, దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారం అందిస్తానని, దైవ దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ పురాతన దేవాలయాలను అభివృద్ధి చేసుకోవడం మన అందరి బాధ్యత అని, దేవాలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి నిధులను మంజూరు చేయిస్తానని ఆయన పేర్కొన్నారు. అలాగే జడ్చర్ల నియోజకవర్గంలోని ఊర్కొండ ఆంజనేయస్వామి దేవాలయాన్ని మరియు గంగాపూర్ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. త్వరలోనే కమిటీని ఏర్పాటు చేసి కమిటీ ద్వారా దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## శ్రీకృష్ణుడి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలి

### టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావు



**సిద్ధిపేట టౌన్ ఆగష్టు 26 (జనంసాక్షి)**

శ్రీకృష్ణ పరమాత్మ చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల వంశీధరావు అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం ఇరుకోడు గ్రామం వద్ద ఉన్న శ్రీకృష్ణ దేవాలయంలో జరుగుతున్న కృష్ణాష్టమి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన వంశీధర్ రావుకు ఆలయ ధర్మకర్తలు, అర్చకులు ఘన స్వాగతం పలుకారు. 5లో..

### కొండపోచమ్మ చెరువు శిఖంలో

## అక్రమ నిర్మాణాలను తొలగించాలి

### సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్





చేర్యాల ఆగస్టు 26 (జనంసాక్షి) :

నాగపురి గ్రామ రెవెన్యూ శివారు కొండ (నల్ల) పోచమ్మ చెరువు శిఖంలో నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాగపురి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 831లో కొండపొచమ్మ చెరువు 22.02 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నది. ఈ చెరువుకు వందలాది ఎకరాల ఆయకట్టు ఉన్నది. కొండపోచమ్మ చెరువు శిఖంలో కొందరు అక్రమార్కులు ఖబ్జా చేసి నిర్మాణాలు చేశారని ఆరోపించారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు గ్రామస్థులు పలుమార్లు పిర్యాదు చేసినా ఏ ఒక్కరూ పట్టించుకోలేదన్నారు. చెరువు శిఖం ఖబ్జా విషయం పై రెవెన్యూ, ఐబీ అధికారులకు ఎన్నో సార్లు పిర్యాదు చేసిన అధికారులకు కనీసం చీమ కుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. చెరువు రక్షణ కోసం వెళ్ళిన గ్రామస్తులపై ఖబ్జా దారులు అనేక కేసులు పెట్టారని, హైడ్రా తరహాలో చెరువు శిఖంలో అక్రమ నిర్మాణాలను తొలగించి చెరువు శిఖం భూమిని కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**బిజినేపల్లి ఆగస్టు 26 (జనం సాక్షి)**

మండల కేంద్రానికి చెందిన గుంపాల నరసమ్మ (75) అనారోగ్యంతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందింది. మృతురాలి కుటుంబాన్ని మండల టిఆర్ఎస్ నాయకులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ బాలస్వామిలు పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట నాయకులు పర్వతాలు, దాసరాజు సాయి, ప్రశాంత్, రిజ్వాన్, గుంపాల శివ, గుంపాల నాగయ్య, మంగి రాములు, ఆనంద్ రెడ్డి, జయరాజు తదితరులున్నారు.



## కృష్ణాష్టమి శుభాకాంక్షలు

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 26 (జనంసాక్షి)**

కృష్ణాష్టమి సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలానికి శ్రీకృష్ణుని మార్గం సమాజానికి మార్గమని, అతని బాల్యం అమోఘమని ప్రతి ఒక్కరు కృష్ణుని బాల్యాన్ని అనుసరించాలని, మామ కంసుడిని కడతేర్చిన మల్లయోధ కృష్ణుడైన కౌరవ సభలో పడతిపరపు నిలిపి, పార్ధుడికి లక్షోపదేశం చేసిన గీత కృష్ణుడైన ఆ బహుముఖ వ్యక్తికి మూలాలు రేపల్లెలో ఉన్నాయని, గోకులంలో ఉన్నంతకాలం కృష్ణుడు ఏ గురుకులానికి వెళ్లలేని అమ్మ ఒడిలోనే అక్షరాలు దిద్దాడని ఆయన ఈ సందర్భంగా అన్నారు.



## బిఆర్ఎస్ కార్యకర్తకు ఆర్థిక సాయం

### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**కల్వకుర్తి ఆగస్ట్ 26(జనం సాక్షి)**

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన ఉప్పల వెంకటేష్ అన్న అనుచరుడు ,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పెరుమాళ్ళ కృష్ణ బైక్ వెళ్తుండగా ప్రమాదవశాత్తు కింద పడి గాయాలు అయినాయి. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ వెంటనే ఫోన్ ద్వారా పెరుమాళ్ళ కృష్ణతో మాట్లాడి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని అండగా ఉంటామని చెప్పి తక్షణం ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం, బిఆర్ఎస్వీ కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్ ,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రామకృష్ణ ,శేఖర్ గౌడ్, బిఆర్ఎస్వి ఉపాధ్యక్షుడు నాగరాజు, గణేష్ ,పాండు ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రమశిక్షణతో క్రీడల్లో రాణించాలి

**కల్వకుర్తి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాధవ రెడ్డి అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సోలపోగుల స్వాములు**

**కల్వకుర్తి ఆగస్ట్ 26(జనం సాక్షి)**

కల్వకుర్తి ఎస్సై మాధవ రెడ్డి అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు వచ్చే నెల 19 20 తారీఖులల్లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ సింథటిక్ గ్రౌండ్‌లో జరగబోయే 10వ తెలంగాణ స్టేట్ జూనియర్ సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ కొరకు కల్వకుర్తి సమీపాన గల సిబిఎం కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్‌ను స్థానిక ఎస్సై మాధవరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అండర్ -14,16,18 20 సం,,ల వయో విభాగాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్‌కి జిల్లా నలుమూలల నుంచి దాదాపు 400 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారని వీరందరిలో నుంచి 30మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు



ఎంపిక చేయనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులనుద్దేశించి స్థానిక ఎస్సై మాధవరెడ్డి మాట్లాడుతూ..క్రీడాకారులు క్రమశిక్షణతో మెలిగి వినయ విధేయతలు కలిగి, గురువులు చెప్పిన మాటలను తుచ తప్పకుండా పాటిస్తూ చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆశించారు. అంతేగాక తను కూడా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారుడనని తద్వారానే నేడు సబ్ ఇన్స్పెక్టర్‌గా ఎంపికయ్యానని క్రీడాకారులల్లో ప్రేరణ కలిగించారు. అనంతరం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు మాట్లాడుతూ యువత రేపటి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ సన్మార్గంలో పయనిస్తూ దేశానికి మార్గనిర్దేశకులు కావాలని అందుకోసం యువత క్రీడల్లో రాణించేలా అథ్లెటిక్స్ అసోసియేషన్ విశేషంగా కృషి చేస్తుందని, అంతేగాక క్రీడల ద్వారా చెడు అలవాట్లు దరిచేరవని తెలిపారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, జాయింట్ సెక్రటరీ పి.పరశురామ్, వైస్ ప్రెసిడెంట్ భిక్షపతి, శ్రీను యాదవ్, పీఈటీలు నారాయణ, రాజేందర్, భారతి, ప్రసాద్, రాజు, శ్రీశైలం, శివ అంజి ,అలాగే స్వేరోస్ నాయకులు ఎం. డి తురాబ్, భీమయ్య, నగేశ్, ఎదిరే మల్లేశ్, తల్లితండ్రులు రమేష్ ,సురేష్ ,నాజర్ కేశవులు తో పాటు మాజీ క్రీడాకారులు, క్రీడాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే మహా ధర్నాను విజయవంతం చేయండి

## ప్రజా సంఘాలు నాయకులు

**కల్వకుర్తి ఆగస్ట్ 26(జనం సాక్షి)**

కృష్ణ మండలం ముడుమాల్ గ్రామం యాదవేంద్ర స్వామి దేవాలయంలోకి రాకుండా దళితుల పెళ్లిని అడ్డుకొని అవమానపరిచిన పూజారి కృష్ణ ఎంపీడీవో ఆఫీస్‌లో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న చక్రపాణిని వెంటనే విధుల నుంచి తొలగించి అరెస్టు చేయాలని నేడు మంగళవారం కృష్ణ మండల కేంద్రంలో జరగబోయే మహా ధర్నాను విజయవంతం చేయాలని నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ....ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ ముడుమల్ గ్రామంలోని యాదవేంద్ర స్వామి మఠంలో పూజారిగా పనిచేస్తున్న బ్రాహ్మణ కులానికి చెందిన చక్రపాణి అనే వ్యక్తి ఈ నెల 18 వ తారీఖున ముడుమాల్ గ్రామంలోని దళిత యువజంట ఓబులేష్ మరియు హిందూపూర్ గ్రామానికి చెందిన యువతితో వివాహాన్ని ముడుమాల్ గ్రామంలోని యాదవేంద్ర స్వామి మఠంలోపల జరగనివ్వకుండా మఠం బయటే చేసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తూ దళిత యువజంటను అవమాన పరచడం జరిగిందన్నారు. స్వయానా అతను ఒక ప్రభుత్వ ఉద్యోగి అయినప్పటికీ ఉద్దేశపూర్వకంగానే అగ్రకులా అహంకారంతో పూజారి చక్రపాణి ఆ దళిత యువజంట పెళ్లిని గుడిలో జరగనివ్వకుండా పైగా ఇలా ఆదేశించమని మఠం పీఠాధిపతులు తనతో చెప్పారని అబద్ధాలు చెప్పడం జరిగిందని ఇలాంటి వ్యక్తిని ప్రభుత్వ ఉద్యోగంలో కొనసాగించడానికి వీలులేదని వెంటనే అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించి అతడి ఉద్యోగాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. కృష్ణ మండల కేంద్రంలో జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని ప్రజలు ప్రజాసంఘాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మద్దిలేటి. ప్రజా కళా మండలి జిల్లా అధ్యక్షుడు బి.రమేష్. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు టి.మాధవ్ కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి చంటి, అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు కే.పాండు. ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి నరసింహులు, ఎస్సీ ఉపకులాలజిల్లా అధ్యక్షుడు సల్ల వెంకటేష్, రాజు, వెంకటేశ్ తదితరులు, పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం

**కల్వకుర్తి ఆగస్ట్ 26(జనం సాక్షి)**

మహమ్మద్ ప్రవక్త కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని కల్వకుర్తి ముస్లీం జేఏసీ సభ్యులు పేర్కొన్నారు. మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ ప్రాంతానికి చెందిన రామగిరి మహారాజ్ అనే పూజారి మహమ్మద్ ప్రవక్త కుటుంబ సభ్యులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా సోమవారం కల్వకుర్తి పట్టణంలో ముస్లీం జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో పాతబస్తీ నుండి పోలీస్ స్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామగిరి మహారాజ్‌పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో



ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ ప్రాంత రామగిరి మహారాజ్ అనే పూజారి మహమ్మద్ ప్రవక్త కుటుంబ సభ్యుల పట్ల అవమానకర తప్పుడు వ్యాఖ్యలను చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. రామగిరి మహారాజ్ మాటలు మతవిద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు వల్ల దేశంలో మత విద్వేషాలు జరిగే ప్రమాదం ఉన్నదని అభిప్రాయపడ్డారు. ముస్లీం సమాజానికి రామగిరి మహారాజ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఏజాస్, తహేర్‌అలీ, ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు సత్తార్, ముస్లీం జేఏసీ నాయకులు పప్పు, మసూద్, ఖాదర్, విక్కి, సోఫి, ఖాదర్, సలాం, సోఫీ, ఖుద్దుస్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సద్ధలోనిపల్లి శ్రీకృష్ణ స్వామి ఉత్సవాలు

**మల్దకల్ ఆగస్టు 26 (జనంసాక్షి)**

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మండల పరిధిలోని సద్దలోని పల్లి గ్రామంలో సోమవారం ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీకృష్ణ స్వామి దేవాలయంలో అర్చకులు కృష్ణయ్య ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు శ్రీకృష్ణ జననం, స్వామివారి ఉత్సవాలు మూడు రోజులపాటు జరుగుతుందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.



# శాంతినికేతన్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 26 (జనం సాక్షి)**

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సోమవారం సదాశివపేట పట్టణం లోని శాంతినికేతన్ విద్యాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మాష్టమి పురస్కరించుకొని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మాలి పటేల్ ప్రభు మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి పుష్కరించుకొని పాఠశాల చిన్నారులు రాధాగోపిక శ్రీకృష్ణా వేషధారణతో పాఠశాల మధురానగరం లా కనిపించింది. మనిషి మనిషిగా బతకమని మంచి సందేశాన్ని ఇచ్చి మానవాళిని సన్మార్గంలో




నడిపించినటువంటి మహోన్నతమైనటువంటి జ్ఞానాన్ని భగవద్గీత ద్వారా సమాజానికి అందించినటువంటి శ్రీ కృష్ణ భగవానుడు జన్మదినాన్ని పాఠశాలల్లో జరుపుకోవడం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు .జాతీయ నాయకులతో పాటు ధర్మ పరిరక్షణ కృషి చేసిన ఇలాంటి పండగలు పాఠశాలలో నిర్వహించుకోవడం విద్యార్థులకు మంచి సందేశాన్ని అందించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈరోజు ప్రత్యేకంగా అలంకరించుకొని రావడానికి విద్యార్థులకు పాఠశాల తరఫున ప్రత్యేక బహుమతులు అందించడం జరిగింది. ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు పాఠశాల తరపున విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పటేల్ ప్రభు, ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అరవింద శ్రీ, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ ఆలయంలో దేశ్ పాండే ప్రత్యేక పూజలు

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 26 (జనం సాక్షి)**



జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని శ్రీ మురళి కృష్ణ ఆలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్ పాండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. జిల్లా వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు రాజేశ్వర్ రావ్ దేశ్ పాండేను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శ్రీకృష్ణుని విగ్రహం అందజేశారు.



## మానవతా మూర్తి..మదర్ థెరిస్సాకు ఘన నివాళి..!

**న్యాల్ కల్, ఆగస్టు 26, (జనం సాక్షి)**

మానవతా వాది, మాతృమూర్తి, నోబెల్ శాంతి పురస్కార గ్రహీత, భారతరత్న కీర్తి పురస్కారాన్ని అందుకున్న మహనీయులు మదర్ థెరిస్సాకు ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం మదర్ థెరిస్సా114వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అబ్రహం మాదిగ మాట్లాడుతూ..థెరిస్సా చేపట్టిన పలు సేవా కార్యక్రమాల ద్వారా ఎందరో అభాగ్యుల జీవితాలను వెలుగును ప్రసాదించిన మహా మాతృ మూర్తి మదర్ థెరిస్సా అని కొనియాడారు. సేవ కొరకు తన జీవితాన్నె త్యాగం చేసి, తను చేసిన అనేక సేవా కార్యక్రమాలు నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో జయరాజ్, జనార్ధన్, కిట్టు, శ్యాంసుందర్, మోహన్, అజయ్,జాకబ్, తదితరులు పాల్గొన్నారు.




## పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమం

**సిద్ధిపేట టౌన్ ఆగస్టు 26 (జనం సాక్షి)**

ఆదివారం రాత్రి సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ చౌరస్తాలో వన్ టౌన్ ఎస్ఐ కనకయ్య గౌడ్, పోలీస్ కళాబృందం, తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా బృంద సభ్యులు మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్ధాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు ఉంటే ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని యువతి యువకులను గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్ధాల బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు ఎవరైనా మత్తు పదార్ధాలకు అలవాటు పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అట్టి వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ

**తూప్రాన్ ఆగస్టు 26 (జనం సాక్షి):**

విద్యార్థులు క్రీడలలో రాణించాలని ఉద్దేశంతో జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడ సామగ్రిని అందిస్తున్నట్లు ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ తెలిపారు బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందేసిన సందర్భంగా మాట్లాడారు జాతీయ రాష్ట్రీయ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు మెడికల్, ఇంజనీరింగ్ వంటి విద్యలో స్పోర్ట్స్ కోట రిజర్వేషన్ వుంటుంది అని మరియు ఆటలో గెలుపు ఓటములు సహజమని, స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబోయే క్రీడలో విజయం సాధించాలని రాష్ట్ర మరియు కేంద్ర స్థాయిలో రాణించాలని తెలిపారు. జియంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు మనకు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని ఇస్తాయి అని మరియు భవిష్యత్తులో కూడా గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు ఇంకా ఏమైనా అవసరమైన క్రీడా సామాగ్రి కావాలి అంటే కూడా పంపిణీ చేస్తామని తెలుపడం జరిగినది. ఈ కార్యక్రమంలో జి.యం.ఆర్ పోచంపల్లి ఎక్స్ ప్రెస్ హైవే మేనేజర్ వెంకటరమణ, మేనేజర్స్ పరందామన్,



ప్రవీణ్ కుమార్,రాజేంద్ర ప్రసాద్, లక్ష్మణ రావు, ప్రవీణ్, సతీష్ కుమార్ పట్నాయక్, రక్ష సిబ్బంది చరణ్ కుమార్, రామకృష్ణ, జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, నవీన్ మరియు విద్యార్దులు పాల్గొన్నారు

# సిద్ధిపేట కమిషనరేట్ పరిధిలో తరచు సర్ప్రైజ్ వాహనాల తనిఖీ

**సిద్ధిపేట బ్యూరో ఆగష్టు 26 (జనం సాక్షి)**

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రాజీవ్ రహదారిపై ఆదివారం సాయంత్రం నుండి రాత్రి వరకు వాహనాల తనిఖీ నిర్వహి ంచడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వాహనాల తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 62, నెంబర్ ప్లేట్ లేని వాహనాల మరియు ఇతర ట్రాఫిక్ వైలేషన్ పై 350 కేసులు, ఫింగర్ ప్రింట్ డ్రైవ్ ద్వారా 225 మంది అనుమాదస్పద వ్యక్తుల పరశీలన గజ్వేల్, సిద్దిపేట, హుస్నాబాద్



పట్టణాలలో ఉన్న లాడ్జిలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం కొరకు జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్,రోడ్డు నిబంధనలు పాటించి క్షేమంగా గమ్యస్థా నాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు లక్ష్మి బాబు, విద్యాసాగర్, ఉపేందర్, శ్రీను, సైదా, లతీఫ్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, మురళి, మరియు సంబంధిత ఎస్ఐలు, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చేర్యాలలో అక్రమ కట్టడాలను కూల్చేయాలి

### మున్సిపల్ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్

**చేర్యాల ఆగస్టు 26 (జనంసాక్షి):**



చేర్యాల పట్టణంలోని అక్రమ కట్టడాలను కూల్చివేయాలని బీఆర్ఎస్ నేత, మున్సిపల్ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. హైడ్రా పేరుతో అక్రమ కూల్చడాలను స్వాగతిస్తున్నామని అన్నారు. దీన్ని రాజకీయ కుట్రగా కాకుండా ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలను తొలగించడం, చెరువులను కాపాడలన్నారు. పర్మిషన్ లేని నిర్మాణాలు, బఫర్ జోన్, చెరువులను ఆక్రమించి ఎఫ్? టీఎల్ పరిధిలో నిర్మించిన బిల్డింగ్‌లను నేలమట్టం చేయాలని సూచించారు. హైడ్రాను చేర్యాలలో కూడా అమలు చేయాలన్నారు. చేర్యాల లోని కుడి చెరువు పరిధిలో ఉన్న భూముల్లో అక్రమ కట్టడాలు ఉన్నాయని అందుకు వాటిని గుర్తించి కూల్చేయాలని తెలిపారు.

## గురుకుల ఉపాధ్యాయుల జీతాలు చెల్లించాలి

### బీసీ సంక్షేమ సమితి పార్లమెంట్ ఇంచార్జి అంబటి

**చేర్యాల ఆగస్టు 26 (జనంసాక్షి):**



సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల ఉపాద్యాయుల జీతాలు యుద్ధప్రాతి పదికన చెల్లించాలని బీసీ సంక్షేమ సమితి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి అంబటి అంజయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన చేర్యాలలో విలేకరులతో మాట్లాడారు. చాలీ చాలని జీతాలతో పని చేస్తున్న గురుకులాల ఔట్ సోర్సింగ్, పార్ట్ టైమ్ ఉద్యోగులకు గత 3 నెలలుగా జీతాలు లేక అనేక ఇబ్బందులతో అప్పులు చేస్తూ దుర్భర జీవితాలు కొనసాగిన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారి, గురుకుల కార్యదర్శి నిర్లక్ష్యం వల్లనే వేతనాలు రావటం లేదని అన్నారు.



## విద్యార్థులకు కరాటే బెల్టుల అందజేత

**మక్తల్ ఆగస్టు 26 (జనంసాక్షి)**

మాస్టర్స్ బోడోఖాన్ కరాటే స్పోర్ట్స్ మక్తల్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు కరాటే బెల్టు టెస్టులు నిర్వహించి, బెల్టులతోపాటు సర్టిఫికెట్ లను పంపిణీ చేసినట్లు ఛీఫ్ సయ్యద్ ఇస్మాయిల్, ఇన్ స్ట్రక్టర్ ఎండీ ఆరిఫ్ తెలిపారు. అంతకుముందు విద్యార్థులు మీద బండరాయి పెట్టుకుని పగలగొట్టడం వంటి సాహసోపేత విన్యాసాలు ప్రదర్శించారు. కరాటేతో శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని అన్నారు. గత 35 సంవత్సరాల నుంచి కరాటేలో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో కరాటేను తప్పనిసరి చేయాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ బెల్ట్ విద్యార్థులు షహిస్తా జబీన్, నందిని, తజముల్, విష్ణు, ఇతర బెల్టులను ప్రగ్నిక, నేహ ,అన్వర్, వెన్నెల, శృతి, సిద్దార్థ, వర్మ, శ్రీనిధి, షీమా, అమీన్, నేహన్ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబును కలిసిన గోపాలకృష్ణ

**వనపర్తి,ఆగస్టు26(జనంసాక్షి):**

టీడీపీ జాతీయ అధ్యక్షుడు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ఆ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి పొట్టినేని గోపాలకృష్ణ సోమవారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్టు భవన్ లో కలిశారు. వనపర్తి జిల్లా పాల్ గల్ మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన గోపాలకృష్ణ గతంలో టీడీపీ కార్యకలాపాల్లో చురకుగా పాల్గొన్నారని చంద్రబాబు గుర్తు చేశారని ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో టీడీపీని బలోపేతం చేస్తామని పార్టీ పూర్వ వైభవం తీసుకురావడానికి పాటుపడాలని కోరినట్లు తెలిపారు.



## సెగల్ ఫౌండేషన్ ద్వారా సోలార్ స్ట్రీట్ లైట్స్

**చిన్న శంకరంపేట్ఆ గస్టు 26 (జనం సాక్షి)**

రుద్రారం గ్రామంలో సెగల్ ఫౌండేషన్ ద్వారా మన గ్రామానికి సోలార్ స్ట్రీట్ లైట్స్ తీసుకురావడం జరిగినది గత రెండు నెలల నుండి ప్రయత్నం చేయగా ఈరోజు మన గ్రామంలో 15 స్ట్రీట్ లైట్స్ అ మర్చడం జరిగినది నాకు సహకరించిన తాజా మాజీ పాలకవర్గానికి మరొక్కసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మన గ్రామం తరపున మరియు పాలకవర్గం తరపున సెగల్ ఫౌండేషన్ సంస్థకి ప్రత్యేక ధన్యవాదాలు రుద్రారం తాజా మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్, సెగల్ ఫౌండేషన్ ద్వారా మన గ్రామానికి ముందు ముందు ఇంకా చాలా చేయడానికి వారి ముందుకు వచ్చారు. కాబట్టి మన గ్రామం తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము.

# ఘనంగా విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం

**మక్తల్ ఆగస్టు 26 (జనంసాక్షి)**



మక్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో విశ్వహిందూ పరిషత్ భజరంగ దళ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మరియు విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో శ్రీకృష్ణుని చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ప్రతినిధులు మాట్లాడుతూ 1964 వ సంవత్సరంలో ముంబైలోని సాందీపని ఆవాసంలో పరమ పూజ్య ద్వితీయ సరసంఘ చాలక్ మాధవరావు సదాశివరావు గోల్వాల్కర్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి రోజునే విశ్వహిందూ పరిషత్ ను స్థాపించడం జరిగిందని అన్నారు. భగవాన్ శ్రీకృష్ణుడు చూపిన బాటలో ధర్మసంస్థాపనకై, విశ్వజన సంక్షేమమే లక్ష్యంగా, విశ్వహిందూ పరిషత్ విశ్వవ్యాప్తంగా పనిచేస్తుందని, అందుకే శ్రీకృష్ణుడు జన్మించిన రోజుననే విశ్వహిందూ పరిషత్ స్థాపన జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు హిందూ ధర్మ పరిరక్షణ ధ్యేయంగా దేశభక్తిని, దైవభక్తిని పెంపొందించుకొని ముందుకు నడవాలని సూచించారు. అనంతరం స్థానిక పట్టణంలోని నారాయణపేట చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, నేతాజీ మార్పు చౌరస్తాలో ఓంకార ధ్వజాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహకార దర్శి భీమ్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఆశప్ప, పట్టణ కార్యదర్శి జుట్ల హనుమంతు, మల్లికార్జునరావు, బజరంగ్ దళ్ ధర్మ ప్రచారక్ దేవర్ ఇంటి భాస్కర్ రెడ్డి, బజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ పసుపుల భీమేష్, పట్టణ ప్రముఖ్ మూర్తి, అక్షయ్, నాగరాజు, శివ, హరీష్, నవీన్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చిట్టెంకు ఘన నివాళి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

స్వాతంత్ర్య సమరయోధుడు, ఉమ్మడి మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం. నర్సిరెడ్డి 95వ జన్మదినం సందర్భంగా సోమవారం నారాయణపేట జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,పార్టీలకు అతీతంగా ఉన్న 'చిట్టెం' అభిమానులు ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం.పర్ణికరెడ్డి, టిపిసిసి సభ్యులు చిట్టెం అభిజయ్ రెడ్డిలతో కలిసి ధన్వాడలోని చిట్టెం. నర్సిరెడ్డి ఘాట్ ను సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధన్వాడ, నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న చిట్టెం. నర్సిరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే డా. చిట్టెం.పర్ణిక రెడ్డి, టిపిసిసి సభ్యులు చిట్టెం. అభిజయ్ రెడ్డిలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి మాట్లాడుతూ తన తాత మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చిట్టెం.నర్సిరెడ్డి ఉమ్మడి మక్తల్ ఎమ్మెల్యేగా ఉంటూ ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు.మక్తల్ నియోజకవర్గంలో భీమా ప్రాజెక్టును ఏర్పాటు చేసి రైతన్నలకు సాగునీరుఅందించారన్నారు. నారాయణపేట నియోజకవర్గ రైతులకు జయమ్మ చెరువు ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీరు అందించాలనే మా తాత చిరకాల కోరికని,అందుకు కాంగ్రెస్ ప్రభుత్వంలో జీవో 69 ద్వారా నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేయడంతో మా తాత మాజీ ఎమ్మెల్యే నర్సిరెడ్డి స్వప్నం సహకారం చేశామన్నారు. నిత్యం ప్రజాసేవలో ఉంటూ ప్రజలకు మంచి చేయాలనేది మా తాతగారు చిట్టెం.నర్సిరెడ్డి ఆలోచన విధానమని, ఆదిశగానే ప్రజాసేవలో ముందుకు



వెళ్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పేట పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం,వివిధ మండలాల అధ్యక్షులు శివారెడ్డి, నరహరి, వీరన్న, బాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి. సుధాకర్, కోణంగేరి హన్మంతు,మనోహర్ గౌడ్,డా. సాయిబాబు, గందే. చంద్రకాంత్, సూర్యమోహన్ రెడ్డి,కౌన్సిలర్లు మహేష్, మాజీ కౌన్సిలర్లు వినోద్, బోయ రమేష్, యూసుఫ్ తాజ్, మైనొద్దీన్, కుర్వ మనోజ్, వెంకటేష్ గౌడ్, ఎరుకలి వెంకటయ్య, ఆనంద్, పెరపల్ల శంకర్, వెంకటప్ప పాల్గొన్నారు.

# నేటి నుంచి శిఖర, ద్వజ స్థంబ,బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



నారాయణపేట జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ అభయాంజనేయ స్వామి ఆలయం లో శిఖర కలశం, ద్వజ స్థంబ,బొడ్రాయి ప్రతిష్ఠి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 27న గోపూజ, ద్వాజారోహన, యాగశాల ప్రవేశం, శిఖర కలశం,బొడ్రాయి,జల్దిబిందే శోభాయాత్ర, పున్యవాచకమ్మహా సంకల్పం,పంచ దాన్యాడివాసం, జలాడివాసం, కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం కలశ స్థాపన, గణపతి పూజ, అష్టదిక్పాలకుల పూజ,నాంది స్థాపన, ప్రతిష్టాపన హెూమాలు, పూర్ణాహుతి, డాన్యాడివాసం, మహనువేద్యం, మహా మంగళ హారతి, శయనాధివాసం, మహామంగల హారతి, అష్టావధానం భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. 28న ఉదయం యాగశాల ప్రవేశం, ప్రతిష్టాపన హెూమం,11 గంటలకు అభయాంజనేయ స్వామి ఆలయ ద్వజ స్తంభం, శిఖర కలశం,బొడ్రాయి యంత్ర ప్రతిష్టాపన అనంతరం పూర్ణాహుతి శిర్వచనం, అనుగ్రహ సందేశం మధ్యాహ్నం మహా నైవేద్యం, మహా మంగళ హారతి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఘనంగా కర్రెమ్మ దేవి ఉత్సవాలు ప్రారంభం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

జిల్లా కేంద్రంలోని తొమ్మిదవ వార్డు పళ్ళ హరిజనవాడలో కర్రెమ్మ దేవి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం యాదగిరి రోడ్డు శివాలయం నుంచి అమ్మవారి శోభాయాత్ర ఖడ్గ విన్యాసాలు, మేళా తాళా లతో పురవీధుల గుండా వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణానికి చేరుకొని వేదమంత్రోచ్చారణతో గోపూజ, యాగశాల ప్రవేశము, ధ్వజ రోహణం, కలశ స్థాపన, నవగ్రహ పూజ, మండపారాధన, జలాధివాసం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. శోభయాత్రలో డప్పు చప్పుళ్ళు, బ్యాండ్ మేళాల మధ్య పోతురాజుల విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు, వివిధ గ్రామాల ప్రజలు



అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**పెబ్బేరు ఆగస్టు 26 (జనం సాక్షి)**

పట్టణ కేంద్రంలో త్రైత సిద్ధాంతము వారి ఆధ్వర్యంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పల్లకి సేవలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. మానవ సేవనే మాధవసేవగా భక్తి తత్వంతో ప్రజా సంక్షేమం కోసం సంస్కృతిక కార్యక్రమాలు ఎంతో గాను దోహదపడతాయని కొనియాడారు, యావత్తు ప్రజానీకానికి శ్రీ కృష్ణాష్టమి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్,శ్రీ రంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, కాంగ్రెస్ నాయకులు రాంపురం సహదేవుడు,రఘువీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట మండలం కోటకొండ సరస్వతి శిశు మందిరంలో సోమవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ కృష్ణ దోలారోహనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు జరిపారు.అనంతరం విద్యార్థులు గొల్ల భామల వేదాధారణలో పాటలు పాడుతూ నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు.



**నారాయణ పేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

గోకుల అష్టమి సందర్భంగా పేట పట్టణంలోని సోమవారం చిన్ని కృష్ణుని వేషాధారణలో ఓ బాబు ముస్తాబు చేశారు.



**వీపనగండ్ల, ఆగస్టు 26(జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలోని అంగన్వాడి ఒకటవ కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు చిన్నారులు శ్రీకృష్ణ గోపిక వేషధారణ అలంకరణతో అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు కే మహేశ్వరి, సువర్ణ, సుగుణ భాయ్, ఎల్లమ్మ ఆయాలు చిన్నమ్మ, లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్ ఆగస్టు 26 (జనం సాక్షి)**



మహబూబ్ నగర్ జిల్లాలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కృష్ణాష్టమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో గల శ్రీకృష్ణ దేవాలయం రంగు శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ దేవాలయానికి వెళ్లే దారిలో వీధి దీపాలు లేకపోవడన్ని, గతుకులమయంగా మారిన రోడ్లను పరిశీలించారు. తక్షణమే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, రోడ్లను మరమ్మతి చేయాలని తమ్మునితో అధికారులను ఆయన ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ ను దేవాలయ కమిటీ సభ్యులు కాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోజా తిరుమల వెంకటేష్, శెట్టి చంద్రశేఖర్, కొప్పుల శ్రీనివాస్, విజయ్ రెడ్డి, సుభాష్, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**న్యాల్ కల్, ఆగస్టు 26, (జనం సాక్షి)**

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం వేడుకను పురస్కరించుకొని సోమవారం మండల గొల్ల కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకను ఘనంగా జరుపుకున్నారు. భాజపా రాష్ట్ర నాయకుడు గొల్ల భాస్కర్, జహీరాబాద్ గ్రామీణ వలయాధికారి జక్కుల హనుమంతు వేడుకల్లో పాల్గొని శ్రీకృష్ణుని చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర భాజపా నాయకుడు గొల్ల భాస్కర్, స్థానిక సీఐ జక్కుల హనుమంతు శ్రీకృష్ణుని జన్మదినోత్సవ పురస్కరించుకొని భక్తులకు మార్గదర్శనం చేశారు. కార్యక్రమంలో భక్తులు నర్సింలు, జగన్నాథ్, శ్రీనివాస్, దత్తు, మొగులప్ప, శివరాజ్, మారుతి యాదవ్, శివరాజ్, మల్లేష్ గంగ్వార్, ఓంకార్, అనిల్ కుమార్, రాములు, నాగన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.



**చేర్యాల ఆగస్టు 26, (జనంసాక్షి) :**

చేర్యాల విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే విశ్వహిందూ పరిషత్ 60వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ధ్వజారోహణం చేశారు. అంతకు ముందు అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని పల్లకి సేవ తీసారు.

అనంతరం విశ్వహిందూ పరిషత్ సంఘ సభ్యులు స్థానిక వాసవి గార్డెన్ లో ప్రత్యేక మండపం ఏర్పాటు చేసి స్వామివారికి అభిషేకం, అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల వెంకన్న, జిల్లా అధ్యక్షులు పాములపర్తి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు పాములపర్తి గీతరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బుస్సా నరేష్, రెండు జిల్లాల విభాగ సహాయ కార్యదర్శి రాజారామ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలను సన్మానించి బాలరాముని ఫోటో జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదం ఏర్పాటు చేయగా భక్తులు స్వీకరించారు.



**సిద్దిపేట టౌన్ ఆగస్టు 26 (జనం సాక్షి)**

సిద్దిపేట మండలం తడ్కపల్లి శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో చిన్నారి,విద్యార్థినీ, విద్యార్థులు కృష్ణుడు, గోపికల, వేషాధరణాలతో అందంగా ముస్తాబై అబ్బురపరిచారు.



**సంగారెడ్డి, ఆగష్టు 26, (జనంసాక్షి):**

సంగారెడ్డి పట్టణంలోని శ్రీ మురళీ కృష్ణ ఆలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని కృష్ణుడికి పూజలు నిర్వహించారు. ప్రజల మధ్య ఐక్యత పెంచడానికి పండుగా దోహద పడుతుందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. కార్యక్రమంలో విజేందర్ రెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు, శ్రవణ్ రెడ్డి, జలంధర్ ఆలయ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుడి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలి

అనంతరం ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయంలో నిర్వహించిన ప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణ శివార్లలో ఇంత పెద్దగా శ్రీకృష్ణ దేవాలయాన్ని నిర్మించడం గొప్ప కార్యక్రమం అని, భక్తులు కోరిన కోరికలను నెరవేరుస్తూ ఎంతోమంది భక్తులకు శ్రీకృష్ణుడు ఆరాధ్య దైవంగా మారారన్నారు. ఆలయ అభివృద్ధి కోసం తన వంతుగా ఆలయ నిర్మాణ పనులకు లక్ష రూపాయలు అందిస్తానని పేర్కొన్నారు. కృష్ణ భగవానుని కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు చంద్రం, కొండం రాజు, సురేందర్ గౌడ్, రాందాస్, వెంకట్ పలువురు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**

నారాయణపేట పట్టణంలో ఇటీవల జరిగిన వివాహంలో ఒక్కటైనా నూతన వధూవరులను పాలమూరు పార్లమెంట్ సభ్యులు డి కే.అరుణమ్మ ఆశీర్వదించారు. నారాయణపేటలో జరిగిన బిజెపి జిల్లా సమావేశానికి వచ్చిన ఎంపి మిర్చి వెంకటయ్య ఇంటికి వెళ్ళి నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం

**అచ్చంపేట (జనం సాక్షి)**

విశ్వహిందూ పరిషత్ 1964 శబరి ఆశ్రమంలో కృష్ణ అష్టమి రోజు కృష్ణ జన్మదినం రోజు ఆవిర్భవించిందని హే ఇందు పరిషత్ అధ్యక్షులు మిరియాల సుధాకర్ అయ్యా తెలిపారు. గ్రామంలో పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు సంబు వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావం రోజు స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ధర్మాన్ని కాపాడుటకేందు పరిషత్ ఆవిర్భవించిందని ధర్మపరచార వర్గ రాష్ట్ర సభ్యులు వేణుగోపాల్ ఎక్కడ ఎవరికి ఆపద వచ్చినా కులం మత వర్గ భేదాలు చూడకుండా సహాయం చేసేది విషయందు పరిషత్ అని అమ్రాబాద్ మండల్ అధ్యక్షుడు సిద్ధంశెట్టి శ్యాంసుందర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు సన్మానం చేశారు.




## బిజెపి సభ్యత్వ నమోదుపై వర్క్ షాప్

**మెదక్ బ్యూరో ఆగస్టు 26(జనం సాక్షి):**

బిజెపి మెదక్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యశాల (వర్క్షాప్) సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ మురళి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి మాట్లాడుతూ ప్రధాని నాయకత్వంలో ప్రపంచంలో ఎక్కువ మెంబెర్ షిప్ కలిగిన పార్టీ బీజేపీ పార్టీ అని, గిన్నిస్ బుక్ అవార్డులో కూడా చోటు చేసుకోవడం జరిగిందన్నారు. కాబట్టి కార్యకర్తలు అందరూ కృషిచేసి సభ్యత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్ గారు, కరణం పరిణిత, రఘువీరా రెడ్డి, తాళ్లపల్లి రాజశేఖర్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎంఎల్ఎన్ రెడ్డి, శ్రీనివాస్, గోడ రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్యే కంటెస్టేడ్ పంజా విజయ్, నందా రెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సుభాష్ గౌడ్, రాచర్ల అశోక్, గడ్డం కాశీనాథ్, యువమోర్చ సతీష్, పాల్గొన్నారు.